# సంస్కారం

డాక్టర్. కె. వి. కృష్ణకుమారి



" నేను చివరిసారిగా చెబుతున్నాను. మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను. సంస్కారం మనిషితో పుట్టక పోయినా, మనిషితో ఎదగాలి. మనిషిని మించి ఎదగాలి. ఒకరికి చెప్పి సంస్కరించ గల అదృష్టం నా సొంతం చేసుకోటానికి నే నెంత తపస్సు చేశానో, ఆ తపస్సును సాహిత్యం ద్వారా ఎలా సఫలీకృతం చేసుకున్నానో మీ అందరికీ తెలుసు. ఈ నాడు నా వ్యక్తిత్వాన్ని ఇంత ఉన్నతంగా తీర్చి దిద్దుకున్నానంటే అందుకు ముఖ్య కారకురాలు దేవత లాంటి నా భార్య. ఇంతటి ఘన సన్మానాలు పదే పదే అందుకోటానికి దోహదం చేస్తున్న నా ఆత్మజ్యోతి నా కలానికి ఆయువుపట్టు. నా ప్రగతి సోపానానికి నిజమైన మార్గ దర్శిని నా భార్య లక్ష్మి."

మధు కళ్ళు చెమర్చడం, పెదాలు వణకటం తన కంఠకు ముందు వేసిన నిలువెత్తు పూలదండను అతి జాగ్రత్తగా పట్టుకుని వేదిక మీదే ఆసీనురాలై ఉన్న భార్యను సమీపించి చటుక్కున దండ వేసేసి ప్రేమాతిశయంతో తల నిమరటం క్షణాల మీద జరిగి పోయాయి.

ఎంతో ఉత్కంఠ తో చూస్తున్న ప్రేక్షకులు తెప్పరిల్లారు.

హర్షధ్వానాలతో ఆడిటోరియం ఐదు నిమిషాలు ఉక్కిరి బిక్కిరై పోయింది.

ప్రఖ్యాత రచయిత మధుకు ఘనంగా సన్మానం జరుగుతూందా రోజు. అందరిలా కాక అతని కో ప్రత్యేక స్థానముంది. సాహితీలోకంలో విపరీతమైన పేరు ప్రతిష్ఠ లున్నాయి. పాఠకలోకం సగర్వంగా ఆరాధించ గల స్థాయిని మించి ఎదిగాడు.

అతన్ని అమితంగా అభిమానించే వారిలో ఎక్కువశాతం స్త్రీలే ఉంటారు. కారణం—

అతని రచనల్లో స్త్రీ జాతి మీద అభిమానం, జాలీ కుప్పలు తెప్పలుగా ఉంటుంది. వీరి సమస్యల పైన నిశిత పరిశీలన ఉంటుంది.

చక్కని పరిష్కారాలూ ఉంటాయి. సమస్యల మీదా, సంఘటనల మీదా అవగాహనే తప్ప పురుషుల మీద పక్ష పాత ధోరణి చూద్దామన్నా కనిపించదు.

అన్నిటినీ మించి తాగుడుకు బానిసైన వాళ్ళని చాలా తీవ్రంగా, నిర్మొహమాటంగా విమర్శిస్తాడు.

తద్వారా బలై పోతున్న స్త్రీల కోసం పూర్తి సానుభూతినీ పుష్కలంగా దోసి పెడతాడు.

పాలనురగల్లాంటి దుస్తుల్లో స్వచ్ఛమైన మనసు కనిపిస్తుంది అభిమానులకి.

ఆ కళ్ళ వెలుగుల్లో అతీతమైన శక్తేదో కనిపిస్తూంది.

శక్తిని మించి సంస్కరించాలనే తపనా కనిపిస్తూంది.

అతని వేష భాషలూ, వాక్చాతుర్యం' ఒకట్టుకునే తీరూ చూస్తున్న అభిమానుల్ని మరింత అభిమానంతో ముంచెత్తి వేశాయి.

ఒకత నెవరో లేచి ఆవేశంగా మైకు అందుకున్నాడు.

"మధుగారి రచనల ప్రభావం మా ఇంటిని పొద్దున పడేసింది. రచనలతో మనుష్యులు మారరనీ, మారటం అసాధ్యమనీ అమాయకంగా అనుకునే వారికి నే నిదే చెబుతున్నాను—'గట్టున పడ్డ చేపలు' అన్న మధుగారి కథ చదివాక, తాగుడుకు బానిసైన నాన్నగారిలో చైతన్యం వచ్చింది. మా మాటలు తల కెక్కించుకునే స్థితికీ, పరిస్థితుల్ని కళ్ళు తెరిచి అర్థం చేసుకునే స్థితికీ వచ్చాడు. ఆ చేపలా గట్టున పడ్డా, మా పరువులు పంచలోనే నిలిచాయి."

మాటలు తడబడుతూ మధుకు పాదాభివందన చేశా డతను.

అలాగే మరో ఇద్దరు కాలేజీ అమ్మాయిలు.

ఇద్దరు యువ నాయకులు.

మరో తల నెరిసిన అనుభవజ్ఞుడు.

మధు కళ్ళు పదేపదే చెమరిస్తుండగానే, చీటికీ మాటికీ లేచి మైకు ముందర పేరు పేరునా అందరికీ ధన్య వాదాలు చెప్పుకుంటున్నాడు

మీటింగ్ చివరి దశ కొచ్చింది.

అంతదాకా ఊపిరి బిగబట్టి చూస్తున్న సరిత చటుక్కున సర్దుకుని ఏక్షణంలోనైనా లేవడానికి తయారుగా కూర్చుంది.

సరిత విద్యాధికురాలు. ఈ మధ్యే భర్తకు బదిలీ అయిన కారణంగా హైదరాబాద్ వచ్చింది. మొదటినుంచీ మధు రచన లంటే పిచ్చి అభిమానం. అతని ఆదర్శాలంటే పిచ్చి ఆరాధన. భర్తకు హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అయిందని తెలియగానే ముందుగా కళ్ళ ముందు నిలిచింది మధు. కళ్ళతో ఏ నాడూ చూడక పోయినా, చాలా తరచుగా వచ్చే అతని ఫోటోలు చిర పరిచితాలు.

ఈ ఊరు వచ్చినప్పట్నుంచీ మధును చూడాలనే కోరిక ఎక్కువ కావటానికి కారణ ముంది.

ఇదిగో మీకోసం!

తెలుగు నవలను కొత్త దారికి మళ్ళించి
పాఠకలోకాన్ని ఎంటర్ టైన్ తోపాటు
ఎన్ లైటెన్ చేస్తున్న

యండమూరి వీరేంద్రనాథ్

ఆంధ్రజ్యోతి వారపత్రిక సీరియల్

అభిలాష

వెల.రు.20.00

వారివే మరికొన్ని నవలలు

| | | | |
|---|---|---|---|
| అభిలాష | 20-00 | ఆ ఒక్కటీ అడక్కు — | 10-00 |
| తులసీదళం | 20-00 | పర్ణశాల | 10-00 |
| తులసి | 20-00 | ఋషి | 10-00 |
| యుగాంతం | 10-00 | చెంగల్వపూదండ | 10-00 |
| రాధా-కుంతి | 10-00 | | |

నిశ్శబ్దం-నీకూనాకూమధ్య 10-00

మీ దగ్గరి బుక్ స్టాల్స్ లో అడగండి. లేకపోతే
అడ్వాన్సు పంపిన V.P.P. లో పంపగలము.





ఆదే సరిత భర్త.

సరిత భర్త మంచి హోదాలో ఉన్న ఉన్నతోద్యోగి. ప్రమోషన్ మీద హైదరాబాద్ రావటంజరిగింది. అయితే, అతనిలో ఉన్న ఒకే ఒక్క దుర్గుణం తాగుడు. ఇక్కడికొచ్చాక ఆ అలవాటు కూడా ప్రమోషనొచ్చింది. హైక్లాసు మనుష్యుల మధ్య హైక్లాస్‌గా ఉండటంతో ఒంటరిగా అయిపోయినట్లు బాధ పడటం మొదలు పెట్టింది సరిత. భర్త ఇదివరకులా తనతో గడపటం లేదనిపిస్తోంది. కొత్తగావచ్చిన స్థాయీ, హోదా తమని విడదీస్తున్నట్టనిపిస్తోంది. ఎంతకీ తను సమాధాన పడలేక పోతూంది.

త నేర్పరచుకున్న ఒంటరితనంలో మధు రచనలకి మరింత దగ్గరైంది.

ఈ రోజు ప్రత్యేకంగా, ప్రత్యక్షంగా వేదిక మీద చూసిన సరిత మనసు ఆరాధనతో, గౌరవంతో ఉప్పొంగి పోయింది.

మధు భార్య లక్ష్మి కుందనపు బొమ్మ. మధు సంస్కారానికి ప్రతినిధి మధు మనసులో భార్య మీద ఎంతటి ఆరాధన!

ఎంతటి ప్రేమానురాగాలు

లక్ష్మి కళ్ళల్లో కనిపించే ఆ కన్నీటిలో ఎంతటి కృతజ్ఞత! ఎటువంటి ఆదర్శ దాంపత్యం వీళ్ళది!

ఏ నాటినుంచో తనలో గూడు కట్టుకున్న అభిమానం ఒక్కసారిగా ఉప్పొంగింది.

వీళ్ళిద్దరూ తనకి పరాయి వాళ్ళు కా దనిపించింది.

అసంతృప్తి పేరుకు పోయిన తన సంసార జీవితంలో అదృష్టవశాత్తు ప్రవేశించిన ఆత్మీయు లనుకుంది.

తనలో గూడు కట్టుకు పోయిన నిరాశ ఎక్కువ కాల ముండదు. తన భర్తలో మార్పు రాగలరోజులు ఎక్కువ దూరంలో లేవు. ఉండకూడదు.

సరిత ఉలిక్కి పడింది.

మీటింగ్ అయిపోయింది.

అందరూ మధు దంపతుల దగ్గర శెలవు తీసుకుంటున్నారు.

మధూ, భార్యా స్టేజ పై మెట్ల మీద నిలబడి అందరికీ నమస్కారాలతో కృతజ్ఞతలు చెప్పుకుంటున్నారు.

పావు గంట గడిచింది.

జనం తగ్గారు కానీ, సన్మానకర్తల. మధు దంపతుల్ని స్టేజ దిగనివ్వటం లేదు. పోటీలు పడి మరీ ఫోటోలు తీయించుకుంటున్నారు.

సరిత ఓపిగ్గా నిలబడి చూస్తూనే ఉంది.

ఫోటోల తతంగం అయ్యాక స్టేజీ దిగబోతూ ఒంటరిగా, అపురూపంగా కనిపిస్తున్న సరితను చూసి—

మధు కళ్ళు చిన్నవయ్యాయి.

కనుబొమ్మలు ముళ్ళు పడ్డాయి.

లక్ష్మితో ఏదో చిన్నగా చెప్పాడు.

లక్ష్మి రాబోతుంటే సరిత క్షణం ఆగలేకపోయింది.

లక్ష్మి రెండు చేతులూ పట్టుకుని ఆత్మీయతతో వూపేసింది.

"ఇవాళ నిజంగా నాకు పర్వదినం."

ఈ రకం భాష కొత్త కాకపోయినా, అతి ఖరీదుగా కనిపిస్తున్న ఈ సౌందర్యవతిని ఆశ్చర్యంగా చూసింది లక్ష్మి.

"చూడక ముందు ఏమో అనుకున్నాను. చూశాక మీ వంటి ఆదర్శ దంపతులు ఇంక ఉండరేమో ననిపిస్తూంది. హైదరాబాద్ వచ్చి నందుకు ఎన్నాళ్ళ కోరికో తీరిపోయింది."

మధు అందర్నీ తప్పించుకుని సరిత దగ్గర కొచ్చాడు.

"నమస్కారమండీ. నేను మీ అభిమానిని. ఎంతటి అభిమానినంటే..."

మాటలు చాలనట్టు తడబడింది.

పెదాలు ఆవేశంతో వణికాయి.

కళ్ళు ఆనందంతో తొణికాయి.

"చెప్పలేను, మధుగారూ! రియల్లీ ఐ కాంట్ ఎక్స్‌ప్రెస్."

తమాషాగా భుజా లెగరేస్తున్న సరితని తదేకంగా చూశాడు మధు.

ఇంతటి ఘన సన్మానం ఒక ఎత్తూ, సరిత అభిమానం మరొక ఎత్తుగా ఉంది.

"మా వారు...సెక్రటరీ. పేరు వినే ఉంటారు. మీరు వినకపోయినా ఆశ్చర్యం లేదు. మా లాంటి అభిమానులు వేల సంఖ్యలో ఉంటారు కదా మీకు!"

సన్మాన కర్తలు—కారు ఎదురు చూస్తూందని చెప్పటంతో ఇష్టంలేక పోయినా కదలక తప్పలేదు మధుకి.

ముఖ్యంగా మధుకి.

గబగబా జేబులోంచి విజిటింగ్ కార్డు తీశాడు.

"ఇదిగోనండి. ఫోన్ నంబర్ కూడా ఉంది. యు ఆర్ ఆల్వేస్ వెల్‌కం."

లక్ష్మి కూడా నవ్వుతూ చేతులు జోడించింది.

• • •

పరిస్థితి మామూలే అయినా, ఇంటికి వచ్చాక సరితకి చికాగ్గా, కోపంగా ఉంది.

రాత్రి పది దాటింది.

చంద్రశేఖర్ ఇంకా ఇంటికి రాలేదు.

మామూలుగా రాడుకూడా. వచ్చేసరికి

పదకొండు దాటొచ్చు, పన్నెండవచ్చు.

హైక్లాస్ మనుష్యులతో, హైక్లాస్ క్లబ్బుల్లో హైక్లాస్ పార్టీస్ మరి.

అసహనంగా పదురు నొక్కుకుంది.

పార్టీ నుంచి ఎంతఆలస్యంగా వచ్చినా, ఇంట్లో కాస్తయినా ఎంగిలి పడతాడు చంద్రశేఖర్.

భార్య తృప్తికోసమే కాదు.

తన తృప్తికోసం కూడా.

నోరు కడుక్కునీ, మజ్జిగ తాగీ ... సరితను ప్రసన్నురాల్ని చేసుకోటానికి అవస్థలు పడతాడు.

శ్రుతి మించితే రాజీకిరాని సరితను ఒదిలేసి నిద్రలోకి జారిపోతాడు —ఇంక భరించాలే వోపిక లేక. పదవి అంట గట్టిన బాధ్యతల్ని దృష్టిలో పెట్టుకుని.

నచ్చదు సరితకి.

సాయంత్రం అవగానే సరదాగా ఇద్దరూ ఎక్కడైనా వెళ్ళాలి.

పిల్లల్ని చూసుకోటానికి ఇంట్లో సర్వెంట్లు ఎలాగా ఉన్నారు. పిల్లలు కాస్త పెద్దవాళ్ళయాక వాళ్ళకు ప్రత్యేక మైన గదీ, ప్రత్యేక సదుపాయాలూ తమ ఏకాంతాన్ని ఏ విధంగానూ భగ్నం చెయ్యవు.

కానీ — తమకు కాదు ... తనకే— ఎక్కువ ఏకాంతం మిగిలిపోతోంది. సాయంత్రం ఏ ఆరు దాటేదాకానో మీటింగ్సనీ ఇవనీ, అవనీ ఫోన్ ద్వారా చెప్పేస్తాడు.

ఆ తరవాత ఇంటికిపోవటం దైవా ధీనం.

అర్ధరాత్రి వాసన వేసే నోటితో దగ్గరకు తీసుకోబోతే ఎవరి సంతోషం?

తప్పనిసరిగా అంతే —

ఆలోచనల్తో తలబ్రద్దలైపోతోంది.

గీతా, రూపా—వాళ్ళ గదుల్లో నిద్ర పోతున్నారు.

వంట మనిషి తను రావటంతోనే అవుట్ హౌస్‌కి వెళ్ళిపోయింది.

ఆవిడకూ తెల్సు—ఎంత రాత్రివే ళయినా, ఎంత కోపంలో ఉన్నా తనూ చంద్రశేఖర్‌తోనే ఎంగిలిపడుతుందని.

చంద్రశేఖర్ వచ్చేసరికి పన్నెండు దాటింది.

''ఐయామ్ సారీ, సరితా! నిద్ర పాడు చేశానా?''

డోసు మరీ ఎక్కువయితే తప్ప కాగినట్టు కన్పించడు.

తీక్షణంగా చూస్తే తల దించు కున్నాడు.

''సారీ అన్నాను.''

మాట్లాడకుండా వడ్డిస్తుంటే బాధగా చూశాడు.

''సరూ! ఇవాళ చాలా లేటవుతుందని ఫోన్చేశాను ... నువ్వు మీటింగ్‌కి వెళ్ళా వుట.''

అన్నంలో మజ్జిగ పోసుకుంటున్న సరిత చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు.

''... ఆలస్యమైతే ఆకలి చచ్చిపో తుంది. అందుకే త్వరగా భోజనం చెయ్య మన్నా.''

''ఆకలే కాదు. అన్నీ చచ్చిపోతాయి.''

కసిగా చేతులు కడుక్కుంటున్న సరి కని తెల్లబోయి చూశాడు చంద్రశేఖర్.

ఆ రాత్రి ...

ఎంత ప్రయత్నించినా నిద్ర రావటం లేదు. చిన్నపిల్లల్తో సమానంగా హాయిగా నిద్రపోతున్న భర్తని చూసి బరువుగా నిట్టూర్చింది సరిత.

ఇటువంటి జీవితమా తను కోరు కుంది?

రోజా పరిపెట్టుకో వచ్చను కున్నది కగాడ భూతద్దంలో కన్పిస్తూన్న యివాళ.

కారణం! ! !

మధూ, లక్ష్మి!

''మధు ఎంత సంస్కార వంతులు.''

లక్ష్మి అంత అదృష్టవంతురాలు.

వీళ్ళతో గడపాలనీ, తన సమస్యల్ని చెప్పుకోవాలనీ, తన సంసారాన్ని దిద్దు కోవాలనీ రాత్రంతా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకొన్నాక మనసు తేలికగా అనిపించింది.

• • •

''హలో ...''

''అల్లో ..''

''హల్లో...మధు గారిల్లేనా అదీ!''

''ఆఁ...''

''ఎవరూ మాట్లాడుతోంటా.''

''పని మనిషిని.''

ఏమాత్రం సౌమ్యంగా లే దా గొంతు.

''మీా రెవరు?'' వ్యంగ్యం, చులకన భావం.

సరిత కోపంగా పెదాలు కొరు క్కుంది.

''నేను అభిమానిని.''

''. . . . . . . .''

''నిన్నే...వారుంటే ఫోనియ్యికసారి''

అభిమానంటే అర్థమవుతుందా ? అయినా అప్రయత్నంగా అనేసిం దామాట.

''. . . . . . . .''

''చూడు...అమ్మగారున్నా సరే!''

ఫోన్ పెట్టిన చప్పుడైంది.

అంటే పెట్టెయ్యలేదు.

''ఎంత పొగ రీ పని ముండకి.''

కసిగా అనుకుంది సరిత.




ఫోను పెట్టేద్దామనుకుంటూనే అప్రయత్నంగా ఆగిపోయింది.

ఏవేవో మాటలూ ... ఆ తరువాత... ఫోన్‌లో స్పష్టంగా విన్పిస్తున్నాయి.

అప్రయత్నంగా సరిత చేతులు ఫోన్‌మీద బిగుసుకు పోయాయి

• •

''మిస్టర్ మధూ! వింటున్నావా? ఉత్తరం వ్రాసి నీ బలహీనతనూ, తొందరపాటు తనాన్నీ బయట పెట్టు కోటం నా కిష్టం లేదు. ఇలా ఫోన్ చెయ్యటం కూడా ఇష్టంలేదు. అయినా గుండె మండిపోతోంది. ఇంక నీ గుండె మండవచ్చు!..ఫర్వాలేదు అదే నా క్కావాలి.

చూడు మిస్టర్! ఏ క్షణానికి ఎంత విలువ ఉందో, ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవ్వరికీ తెలీదు.

నిన్న నీకు ఫోన్ చేశాను.

మీా పనిమనిషిని తిట్టుకున్నా గానీ, చాలా తెలివిగలది—నా కళ్ళు తెరి పించింది.

మధూ! నీ రచనలు చదివాను. అభిమాని నయాను. నిన్ను, నీ పట ఏనూ స్టేజిమీద చూశాను.

నయం. మర్నాడే కళ్ళు తెరుచు కున్నాను. ఫోన్‌లో నీ గావు కేకలూ, ముద్దుమాటలూ, అసభ్యమైన తిట్లూ.. ఛీఛీ...

ఆనాడు లక్ష్మిగారి కన్నీటికి అర్థం ఇదా ?

అవి ఆనంద భాష్పాలు కావు. నీ విశ్వరూపానికి ఆ అమాయకురాలి నిస్సహాయ తన్న మాట.

చూడు మిస్టర్ మధూ! నీ భ్రమ తొలగించుకోటానికి, నిన్న సాయంట పైగా ఫోన్ ద్వారా మీా భాగోతం విన్నాను.

నీ సంస్కారం అర్థమైంది.

లక్ష్మిదేవిలాంటి భార్యను గౌర వించలేని వాడివి, ఎటువంటి బలహీన తల్నీ జయించలేని ఇంత అల్పుడివి— ఇన్ని నీతులు చెప్తున్నావా?

ఆత్మ వంచనతో అందర్నీ వంచి స్తున్నావా!

ఛీ ఛీ. వెన్నెముక లేని జంతువ్వి— సమాజపు వెన్నెముక సవరిస్తావా?

వ్యసనాల పుట్టవి— మనుష్యులకి నీతిని నేర్పుతావా? ఒక్క మెతుకే కాదు, మిస్టర్! నిన్న సాధ్యమైనంతవరకూ, నీ బ్రతుకు అర్థం చేసుకోగలిగాను.

కిరసనాయిలు లేక కొడిగట్టినట్లు వెలిగేపాటి సంస్కారం నీది. పైకి ఉడికినట్టు కన్పిస్తున్న గుప్పెడు మెతుకుల్ని చూపించి, గారడీ చేసి తమాషా చేస్తున్నావ్ నువ్వు.

అడుగంతా మాడి వాసనకొట్టే ఉడికీ ఉడకని గింజల్ని కుక్కలు కూడా ముట్టవ్.

ఆ స్థితి నీకు తప్పకపోవచ్చు.

మావారికీ బలహీనతుందేమో గానీ, బలహీనతకు బానిసయ్యే స్వభావం లేదు.

నాలో తొందరపాటుతనముందేమో గానీ, వెన్నెముకతో నిటారుగా నిలబడి, నా ఇంటిని చక్కబెట్టుకోగల నేర్పుంది.

చూడూ! ఎంతగా అభిమానించవ పోతే ఇంతగా ద్వేషిస్తున్నానో అర్థం చేసుకో.

సాహిత్యానికి ద్రోహం చేస్తున్నావు. మంచిది కాదు.

చూడూ, నిన్ను చూసి కాదు.

నీ భార్యనీ, సమాజాన్ని చూసి జాలిపడుతున్నాను.''

అవతల ఫోను జారిపోయి ఎంత సేపైందోగానీ—

కసితీరని సరిత ఆవేశం ...
ఎందుకు ప్రవహిస్తున్నా ...